Record of the Discussions of Comrades G.M. Malenkov and M.A. Suslov with the Representatives of the Central Committee of the Communist Party of India Comrades Rao, Dange, Ghosh, and Punnaiah

21 February 1951

కామ్రేడ్స్ జి.ఎం. మాలెంకోప్ మరియు ఎం.ఎ. సుస్లోప్ భారత కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధులైన కామ్రేడ్స్ రావు, డాంగే, ఘోష్ మరియు పున్నయ్యలతో జరిపిన చర్చల రికార్డు.

ఫిబ్రవరి 21, 1951

మాలెన్కోప్: సంస్థాగత సమస్యలను మాతో చర్చించాలనే మీ కోరిక గురించి మాకు సమాచారం అందింది. పార్టీ కార్యక్రమానికి సంబంధించిన సమస్యలపై చర్చలు కొన్ని రోజుల్లో జరుగుతాయని మీకు ఇప్పటికే తెలుసు.

చండ్ర రాజేశ్వర రావు: అవును, మేము సంస్థాగత ప్రశ్నల గురించి మాట్లాడాలనుకుంటున్నాము. మా ప్రధాన సంస్థాగత సమస్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: పార్టీ మహా సభను వాయిదా వేయడం, కేంద్ర కమిటీ కూర్పుకు సంబంధించిన సమస్యను మనం పరిష్కరించుకోవాలి. పార్టీలో అంతులేని చర్చలను ముగించాల్సిన అవసరం ఉందని కామ్రేడ్ స్టాలిస్ చెప్పారు. రాజకీయ పంథాను నిర్ణయించిన తర్వాత పార్టీ కాంగ్రెస్ జరగాలని మేము భావిస్తున్నాము. ఇప్పటికే చాలా కాలంగా పార్టీ మహాసభ ఎందుకు జరపలేదో పార్టీ సభ్యులకు, ప్రజలకు మేము వివరించాల్సి ఉంటుంది. అట్టడుగు స్థాయి నుండి ప్రారంభమై అత్యున్నత స్థాయి వరకు పార్టీ అంగాలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలనే అభిప్రాయం మా పార్టీలో ఉంది.పార్టీ మహాసభను వాయిదా వేయాలని మాకుగా మేము చెబితే డానికి బలం

ఉండదు. అయితే, ఇది అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమ సలహా అని మేము చెబితే, పార్టీ సభ్యులను ఒప్పించడం సులభం వుతుంది. ఇప్పుడు రెండవ సమస్య కేంద్ర కమిటీ కూర్పు గురించి కొంత వివరణ:. ప్రస్తుత కేంద్ర కమిటీ సభ్యులలో, 14 మంది మిగిలి ఉన్నారు (1949లో కేంద్ర కమిటీలో 31 మంది ఉన్నారు; మే 1950లో 9 మంది ఉన్నారు). ఇది పార్టీ లోని అన్ని ధోరణులకు ప్రాతినిధ్యం వహించదు, మా ధోరణికి, ఘోష్ మరియు డాంగేల ధోరణికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుంది. అందువల్ల, అటువంటి కేంద్ర కమిటీ పార్టీ ఐక్యతకు హామీ ఇవ్వలేదు. జోషిని తిరిగి పార్టీలో చేర్చుకోవాలని నాకు అనిపిస్తోంది. పార్టీ ఐక్యతకు హామీ ఇవ్వడానికి ఇది అవసరం. జోషిని కేంద్ర కమిటీలో ఎందుకు చేర్చుకోలేదని పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మేము జోషికి విరుద్ధమైన వైఖరిని కలిగి ఉన్నాము, కానీ ఆయన కేంద్ర కమిటీలో భాగం కావాలని నేను భావిస్తున్నాను. ప్రావిన్సులలో ఉన్న కొన్ని ధోరణులకు కేంద్ర కమిటీలో ప్రాతినిధ్యం లేదు. వాటికి ప్రాతినిధ్యం ఉండాలి. ఈ విధంగా మాత్రమే మనం ముందుకు సాగగలం. మా రోజువారీ ఆచరణాత్మక పనిలో తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవడానికి CPSU (b) తో క్రమం తప్పకుండా సంబంధాలు ఏర్పరచుకోవడం అవసరమని నేను భావిస్తున్నాను. మా కాలంలో, 1933లో CPSU (b) కేంద్ర కమిటీ సలహా మాకు ఇవ్వబడింది. 1947లో, డాంగే, ఝడనోవ్ ల మధ్య చర్చ జరిగింది, కానీ అప్పుడు మాకు ఇచ్చిన సలహా అరకొరకగా అమలు చేయబడింది. ఈ సలహాను ఎందుకు అమలు చేయలేదో డాంగే మాకు తెలియజేయకపోవడం దారుణమని మేము భావించాము. నిర్దిష్ట వ్యక్తులను బాగా తెలుసుకోవడానికి మాకు ఏ సలహా ఇవ్వబడిందో [మరియు] దానిని ఎలా విధ్వంసం చేశారో మేము తెలుసుకోవాలనుకుంటున్నాము. 1947లో, ప్రపంచ ట్రేడ్ యూనియన్ల సమాఖ్య సమావేశం నుండి తిరిగి వస్తున్న చైనా సహచరులలో ఒకరు జోషితో 6-7 గంటలు చర్చలు జరిపారు, కానీ దీని గురించి ఏదీ కేంద్ర కమిటీకి నివేదించబడలేదు. ఇటీవలే దాని గురించి మేము తెలుసుకున్నాము.

మాలెన్కోవ్: సంస్థాగత సమస్యల పరిష్కారాన్ని సూత్రప్రాయంగా ఎలా సంప్రదించాలో

మేము మీకు సలహా ఇవ్వగలము. వ్యక్తిగత ఆచరణాత్మక సమస్యలు మరియు వివరాలపై మేము మీకు సలహా ఇవ్వలేము కాబట్టి మీరు మమ్మల్ని క్షమించాలి. మా సలహా తప్పనిసరి కాదని నేను మీకు గుర్తు చేయాలనుకుంటున్నాను. మీరు దానిని అంగీకరించనూవచ్చు లేదా అంగీకరించకపోనూవచ్చు.

భారత కమ్యూనిస్ట్ పార్టీ మహాసభను వాయిదా వేయడాన్ని సమర్థించడానికి అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమం సలహాపై ఆధారపడటం తప్పు అని నాకు అనిపిస్తోంది. ఇది హానికరం. మిమ్మల్ని మాస్కో ఏజెంట్లుగా చిత్రిస్తారు, ఇది భారతదేశంలోని కమ్యూనిస్ట్ ఉద్యమానికి నష్టం కలిగిస్తుంది.

ఏ కమ్యూనిస్టు పార్టీని అయినా మాస్కో ఏజెంట్ అని పిలవడానికి కనీస సాకును కూడా ఇవ్వకుండా మేము ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటాము. భారత కమ్యూనిస్ట్ పార్టీ అటువంటి సంస్థాగత సమస్యను ఎదుర్కోగలదా లేదా అనే విషయంలో, అది ఆ సమస్యని పరిషకసరించుకోగలరని మేము భావిస్తున్నాము. మీకు ఇప్పుడు పార్టీ కార్యక్రమం ఉంటుంది. ఇది ఒక ముఖ్యమైనది. CPSU (b) మరియు భారత కమ్యూనిస్ట్ పార్టీ మధ్య ప్రస్తుత దశ సంబంధాల ప్రయోజనం ఇదే: మనం భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యక్రమ పత్రాన్ని రూపొందిస్తాము. ఈ పత్రం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలన్నింటికీ ఆధారం అవుతుంది. ఇది భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాలను సులభతరం చేస్తుంది.

కమ్యూనిస్ట్ పార్టీలోని అత్యంత విశ్వసనీయమైన, పరీక్షించబడిన సభ్యులు కేంద్ర కమిటీలోకి తీసుకోవాలే కానీ, పార్టీలో ఉన్న అన్ని ధోరణుల ప్రతినిధుల మిశ్రమాన్ని కేంద్ర కమిటీ సూచించకూడదు. కొంతమంది వ్యక్తిగత సహచరులతో ముఖ్యంగా జోషితో ఎలా వ్యవహరించాలి అని మీరు అడిగారు. మీరు మీ కార్యక్రమాన్ని రూపొందించిన తర్వాత, ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన కేంద్ర కమిటీ మొత్తం పార్టీని సమీకరించే అన్ని కార్యకలాపాలను నిర్ణయిస్తుంది. కేంద్ర కమిటీని ఏర్పాటు చేయడంలో, పార్టీని కార్యక్రమం సూచించిన దిశలో నడిపించగల సామర్థ్యం ఉన్న విశ్వసనీయమైన, పరీక్షించబడిన సహచరులను చేర్చాలి. జోషి ఈ దృక్కోణం నుండి ముందుకు సాగుతారా లేదా అనేది మీరే పరిశీలించాలి. మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకోకపోతే, ఈ విషయంపై గతంలో చర్చలు జరిగాయి. జోషి పార్టీ సంకల్పాన్ని, కార్యక్రమాన్ని ఏ స్థాయిలో నెరవేరుస్తాడో ధృవీకరించుకోవడం అవసరం.

భారత కమ్యూనిస్ట్ పార్టీకీ CPSU (b) కీ మధ్య సంబంధం అవసరం. అది ఉపయోగకరంగా ఉంది. ఆ మేరకు, భారత కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ ఈ సంబంధాన్ని ఏదోవిధంగా నిర్వహించవచ్చు, అలా చేయడం అవసరం. మేము దీనికి [మీకు] సహాయం చేస్తాము. బహుశా దీని కోసం రేడియో సంబంధాలలో నిపుణులతో కూడిన ఒక సంస్థను స్థాపించడం గురించి మనం ఆలోచించవచ్చు. ఈ ప్రయోజనం కోసం మేము కొంత సహాయం అందించగలం.

డాంగే: 1947లో చర్చ జరిగిన సమయంలో, అలాంటి ప్రతిపాదనను తీసుకువచ్చారు కానీ అమలు చేయకుండా వదిలేశారు.

ఘోష్: సంస్థాగత సూత్రాల ప్రశ్నలపై సలహా పొందిన తరువాత, మేము దీనిని ఇంతటికే పరిమితం చేయాలనే, సంస్థాగత సంబంధాల వ్యవహారాలన్నింటినీ భారత కమ్యూనిస్ట్ పార్టీకి వదిలివేయాలనే మీ సూచనను నేను అంగీకరిస్తున్నాను.

తూర్పు పాకిస్తాన్‌లో శాశ్వతంగా స్థిరపడిన భారత కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుల విషయంలో, వారిని కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగించాలా అని నేను మిమ్మల్ని అడగాలనుకుంటున్నాను.

మాలెంకోవ్: తూర్పు పాకిస్తాన్ కార్మికులతో సంబంధాలు కలిగి ఉండటం సహాయకరంగా ఉంటుంది. సంస్థాగత సంబంధాలు కలిగి ఉండటానికి, వారిని కేంద్ర కమిటీ సభ్యులుగా కలిగి ఉండటం తప్పనిసరి కాదు.

డాంగే: కామ్రేడ్ ఝడనోవ్ తో నా సమావేశం గురించి ఇక్కడ ప్రస్తావించబడినందున, నేను మాస్కో నుండి తిరిగి వెళ్ళిన తర్వాత ఆ సమావేశం గురించి మా పార్టీ పొలిట్‌బ్యూరోకు - కామ్రేడ్స్ రణదివే, జోషి, అధికారిలకి వివరణాత్మక నివేదిక ఇచ్చానని మీకు తెలియజేస్తున్నాను. నేను పూర్తి కుట్ర కేసులను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో పనిచేస్తున్నందున, నా నివేదికను లిఖిత పత్రం రూపంలో పంపిణీ చేయడం ప్రమాదకరం కాబట్టి పంపిణీ సాధ్యం కాకపోవడంతో దీనికి సంబంధించిన పత్రం లేదు. రేడియో సంబంధాల విషయంతో సహా అన్ని విషయాలను నేను తెలియజేసాను. ఫిబ్రవరి 1948లో పార్టీ రెండవ మహాసభ జరిగింది, ఏప్రిల్‌లో నన్ను జైలులో ఉంచడంతో పార్టీతో సంబంధం తెగిపోయింది.

మాలెన్కోవ్: గత చర్చలలో పార్టీలో కేండిడేట్ సభ్యత్వాన్ని ఏర్పాటు చేసే సమస్యను మేము ప్రస్తావించాము. ఇది పార్టీ నాణ్యతను పెంచడానికి, పరీక్షించబడిన వ్యక్తులను ఆకర్షించడానికి సహాయపడుతుంది, పార్టీ సభ్యత్వాన్ని ఎక్కువగా పెంచడానికి కాక, పార్టీలోకి తీసుకునే వ్యక్తుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తుంది.

డాంగే: అవును, మేము ఈ సూచన గురించి ఆలోచించాము. ఇది ఆచరణీయమని భావిస్తున్నాము.

పున్నయ్య: మా కార్యక్రమం ప్రచురించబడిన తర్వాత, చాలా సమస్యలను మేము చాలా ఎక్కువగా గందరగోళపరిచామని మాకు స్పష్టమవుతోంది. చాలా సమస్యల విషయంలో ఉదాహరణకు, చైనా అభివృద్ధి

మార్గాన్ని అర్థం చేసుకునే సమస్యపై మేము తప్పు చేశాము అని స్పష్టమవుతోంది. కార్యక్రమం ప్రచురించబడిన తర్వాత, ఆ కార్యక్రమానికి, కేంద్ర కమిటీకి నైతికంగా మద్దతు ఇచ్చే సోదర కమ్యూనిస్ట్ పార్టీల ప్రముఖ కథనాలు పత్రికలలో రావాలి. ఇది మాకు గొప్ప సహాయంగా ఉంటుంది. భారతదేశంలో గెరిల్లా పోరాటం సమస్యపై నాకు ఉన్న కొన్ని అనుమానాల నివృత్తికి నాకు స్పష్టత ఇవ్వాలని కూడా నేను మిమ్మల్ని అడిగాను.

మాలెన్కోవ్: మీరు కేంద్ర కమిటీ పేరుతో పార్టీ కార్యక్రమాన్ని ప్రకటిస్తారు, అది ఆ కార్యక్రమం ఆధారంగా ప్రజలను ఏకం చేస్తుంది. దీని ఫలితంగా, కార్యకర్తలు కార్యక్రమం చుట్టూ ఐక్యమవుతారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యక్రమం ప్రచురణ వారితో మన సంబంధాలను నిర్ణయిస్తుందని నేను భావిస్తున్నాను. భారత కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ వైఖరి చాలా బలంగా ఉంటుంది. ఆపై ఆ వాస్తవం - మునుపటి అభిప్రాయాలు ఏమైనప్పటికీ, కార్యక్రమం బయటకు వచ్చిన తర్వాత అవి ద్వితీయ ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి, అది కేంద్ర కమిటీని ఏకం చేస్తుంది. మీలో ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమానికి దృఢంగా సహకరించిన వ్యక్తిగా గుర్తించబడతారు. ఇది గందరగోళాన్ని అంతం చేస్తుంది, కార్యక్రమం ఆధారంగా కేంద్ర కమిటీని ఏకం చేస్తుంది.

ఘోష్: నేను దీనితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నిజానికి మా కార్యక్రమం ప్రచురణ జరిగితే, అది పూర్తిగా సరిపోతుంది.

మాలెన్కోవ్: కామ్రేడ్స్ మీరు ఇంకా మమ్మల్ని అడగడానికి ఏవైనా ప్రశ్నలు ఉన్నాయా? 'వామపక్ష కార్మికుల సంస్థలు క్లిష్టమైన భౌతిక సమస్యల నుండి బయటపడాలనుకుంటే, ప్రస్తుతం వారికి సహాయం చేయడానికి అంతర్జాతీయ ఫౌండేషన్' ఉందని, వారు దానిని పరిగణనలోకి తీసుకోవాలని నేను వారికి తెలియజేయాలనుకుంటున్నాను. దీనికి అనుగుణంగా మేము సహాయం అందించగలము.

చండ్ర రాజేశ్వర రావు: మేము దీని గురించి ఆలోచించి మీకు తెలియజేస్తాము.

డాంగే: ప్రజలపై, ముఖ్యంగా భారతదేశ చరిత్ర, తత్వశాస్త్ర సమస్యలపై బూర్జువా భావజాలం చూపే ప్రభావానికి వ్యతిరేకంగా మేము పోరాటాన్ని ప్రారంభించాలి. ఈ సమస్యలపై బూర్జువా మనస్తత్వశాస్త్రం ఆమోదయోగ్యమైనదని మా యువత భావిస్తున్నారు. బహుశా అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ప్రత్యేక కర్తవ్యాన్ని స్వయంగా చేపట్టి మనకు కొంత సహాయం అందించాలి. భారతదేశంపై ఇక్కడ కనిపించే పుస్తకాల ఆంగ్ల అనువాదాలు మాకు అవసరం. ముఖ్యంగా, భారతదేశంపై మార్క్స్ యొక్క (క్రోనోలాజికల) కాలక్రమణిక నోట్‌బుక్‌లను మేము స్వీకరించాలనుకుంటున్నాము. భారతదేశ చరిత్రకు అంకితమైన రెండు పుస్తకాలు, డైకోవ్[i] పుస్తకం, భారతదేశ ప్రాచీన చరిత్రపై నా పుస్తకం మాత్రమే మా వద్ద ఉన్నాయి. భారతదేశంలోని

శాస్త్రీయ రచనలని అకాడమీ ఆఫ్ సైన్సెస్ రచనలతో అనుసంధానించడానికి సంబంధిత రూపాలను మనం కనుగొంటే, అది మాకు గొప్ప సహాయంగా ఉంటుంది.

ట్రేడ్ యూనియన్ సమస్యలపై చర్చ కోసం ఆల్-యూనియన్ సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ చైర్మన్ కామ్రేడ్ కుజ్నెత్సోవ్‌తో సమావేశం కావాలన్న అభ్యర్థనకు నేను తిరిగి గుర్తు చేస్తున్నాను.

కామ్రేడ్. మాలెంకోవ్ కామ్రేడ్ డాంగే అభ్యర్థన నెరవేరుతుందని అన్నారు.

[సేకరణ] వి. గ్రిగోరియన్ 22.II.51

టైప్‌స్క్రిప్ట్

[i] A. M. డయాకోవ్ 1930ల నుండి భారతదేశంపై ప్రముఖ సోవియట్ నిపుణుడు, రాజకీయ వ్యాఖ్యాత. 1948లో, ఆయన రాసిన 'ది నేషనలిటీ క్వశ్చన్ అండ్ ఇంగ్లీష్ ఇంపీరియలిజం ఇన్ ఇండియా' పుస్తకం భారతదేశ జాతీయులలో విప్లవ కార్యకలాపాలకు అవకాశాలను ఎట్టి చూపింది. 1952లో ఆయన అతి ఉత్సాహంపై దాడి జరిగింది, డైకోవ్ ఆత్మవిమర్శ చేసుకున్నాడు.

కర్తలు
మలెంకోవ్, జార్జి మక్సిమిలియానోవిచ్, 1901-1988

చండ్ర రాజేశ్వర రావు,

డాంగే, శ్రీపాద్ అమృత్, 1899-1991

ఘోష్, అజోయ్, 1909-1962

చర్చించబడిన సబ్జెక్ట్‌లు

భారతదేశం--విదేశీ సంబంధాలు--సోవియట్ యూనియన్
కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా
చర్చించబడిన ప్రదేశాలు
భారతదేశం,సోవియట్ యూనియన్
డాక్యుమెంట్ సమాచారం అందించిన విల్సన్ సెంటర్ కు విరాళం అందించండి.

FEBRUARY 21, 1951

RECORD OF CONVERSATIONS BETWEEN G.M. MALENKOV AND M.A. SUSLOV WITH THE REPRESENTATIVES OF THE CENTRAL COMMITTEE OF THE COMMUNIST PARTY OF INDIA

This document was made possible with support from the MacArthur Foundation

CITATION
SHARE
VIEW DOCUMENT IN ENGLISH

Record of the Discussions of Comrades G.M. Malenkov and M.A. Suslov with the Representatives of the Central Committee of the Communist Party of India Comrades Rao, Dange, Ghosh, and Punnaiah

21 February 1951

Malenkov: We have been informed of your desire to discuss organizational questions with us. As you already are aware, discussions on questions touching on the program of the party will take place in a matter of days.

Rao: Yes, we wish to talk about organizational questions. Our main organizational problems are the following: we must settle the question of the postponement of the congress and the composition of the Central Committee. Comrade Stalin spoke of the need to finish the endless discussions in the party. We consider that the party congress should take place after the determination of the political line. We will need to explain to the party masses why, when the congress has not been held for a significant period already, it has not been fixed in the current period. In our party the opinion exists that the party organs starting from the lowest and ending with the highest must be elected in a democratic way. If we in our own name say that the party congress must be put off, that would probably not carry weight. If, however, we say that this is the advice of the international communist movement, then we may convince the members of the party. Now some words on the second question: the composition of the Central Committee. From the constituents of the current Central Committee, 14 persons are left (in 1949 the Central Committee consisted of 31 persons; in May 1950 there were 9 persons). It is not representative, as only our tendency and the tendency of Ghosh and Dange are represented. Therefore, such a Central Committee cannot guarantee the unity of the party. It seems to me that Joshi must be reinstated to the party. This is necessary in order to guarantee the unity of the party. The question of the entry of Joshi as a part of the central committee would be put up by a significant number of party members. We hold contrary positions to Joshi, but I consider that he must become part

of the central committee. Some trends which exist in the provinces are not represented in the central committee. They must be represented. Only thus will we go ahead. I consider that it is necessary to establish regular contact with the CPSU (b) for the benefit of resolving questions which spring up in the course of our daily practical work. In our time, we were given the advice of the CC of the CPSU (b) in 1933. In 1947, the discussion between Dange and Zhdanov took place, but the advice we were then given was half implemented. We found it outrageous that Dange never informed us why this advice was not carried out. We wish to know what advice was given to us [and] how it was sabotaged so that we may get to know particular individuals better. In 1947, one of the Chinese comrades returning from a session of the World Federation of Trade Unions had a discussion with Joshi lasting 6-7 hours, but nothing of this was reported to the Central Committee, and we learned about it only recently.

Malenkov: We can give you advice as to how in principle one should approach the resolution of organizational questions. You must excuse us as we will not manage to give you advice on separate practical problems and details. I wish to remind you that our advice is not obligatory. It may or may not be accepted by you.

It seems to me that for you to cite the advice of the international communist movement, in order to lean upon this advice to justify the postponement of calling the congress of the Communist Party of India, would be incorrect. It is harmful. You will be declared agents of Moscow and this will inflict damage on the communist movement in India.

We always avoid giving the least pretext to dub this or that party an agent of Moscow. Whether the Communist Party of India can cope with such kind of an organizational problem, we think that they can manage it. You will now have a party program. It is an important circumstance. In this is the advantage of the present stage of relations between the CPSU (b) and the Communist Party of India: we will work out the document, the program of the Communist Party of India. This document will lie at the basis of all of the activities of the Communist Party of India. It will facilitate the activity of the Communist Party of India.

The most reliable and tested members of the Communist Party must come into the Central Committee. The central committee must not represent an amalgam of the representatives of all of the existing tendencies in the party. You asked how some individual comrades should be dealt with. First of all, Joshi. Once you have your program, the Central Committee as currently constituted will determine all activity which will rally the entire party. In constituting the Central Committee, the reliable and tested comrades must be included who have the ability to lead the party in the direction indicated by the program. Whether Joshi proceeds from this point of view is for you to consider. If I am not mistaken, there were previous discussions on this theme. It is necessary to verify in what measure Joshi will fulfill the will and program of the party.

Contact between the Communist Party of India and the CPSU (b) is necessary. It has been useful. To that measure, in whatever way the Central Committee of the

Communist Party of India might carry out this contact, it is necessary to do it. We will assist [you in] this. Maybe we can think of establishing an organization of specialists in radio relations for this. We might be able to render some sort of assistance for this purpose.

Dange: At the time of the discussion in 1947, such a proposal was brought up but was left unimplemented.

Ghosh: I agree that, having obtained advice on principles on organizational questions, we will limit it to this and must leave all the affairs of organizational relations for the Indian Communist Party.

I wish to ask you, so far as members of the Central Committee of the Communist Party of India who are permanently situated in East Pakistan are concerned, should they be members of the Central Committee.

Malenkov: To have relations with the workers of East Pakistan is helpful. To have organizational relations, i.e., to have them as members of the Central Committee, is not obligatory.

Dange: Since my meeting with Cmrade. Zhdanov has been referred to here, I must inform you that after my return from Moscow I made a detailed report on this meeting to the Politburo of our party–Comrades Ranadive, Joshi, Adhikari. There is no document of this for the reason that I was working in conditions of complete conspiracy and it was not possible to distribute my report in the form of a written document then as that would have been dangerous. I communicated all the questions including the question of radio relations. In February 1948 the Second Congress of the party took place and in April I was put into prison and cut off from party life.

Malenkov: In past discussions we touched upon the question of instituting candidate membership in the party. This would help to raise the quality of the party and draw in tried and tested people, not enlarging the membership of the party too much but rather placing emphasis on the quality of persons taken into the party.

Dange: Yes, we thought over this suggestion and consider it feasible.

Punnaiah: After our program is published, it will be clear that we strongly made a mess-up of many questions. It will be clear that we were incorrect on many questions. For example, on the question of understanding the Chinese path of development. After the publication of the program, let there appear leading articles in the press of the fraternal communist parties morally supporting the program and the Central Committee. This would be a great help to us. I asked you also to bring clarity to some questions which I have on the problem of partisan warfare in India.

Malenkov: You will bring out the program of the party in the name of the Central Committee which will unite people on the basis of that program. Following from this, the

activists will unite around the program. I think that the publication of the program of the Communist Party of India will determine our relations to them. The position of the Central Committee of the Communist Party of India would be very strong. And then that fact–whatever were the earlier points of view–acquires a secondary significance once the program comes out, uniting the Central Committee. Each one of you would be recognized as one who steadfastly contributed to the party program. This will end confusion and unite the Central Committee on the basis of the program.

Ghosh: I fully agree with this. Once the publication of our program is a fact, that will be fully sufficient.

Malenkov: Do the comrades still have any questions for us? I want to inform the comrades that if they wish to get to the bottom of difficult material problems, then they might want to take into consideration that at the present time there exists the 'International foundation to help the left workers' organizations.' We can render help in accordance with this.

Rao: We will think over this and inform you.

Dange: We need to open the struggle against the influence of bourgeois ideology over the masses, particularly on the questions of the history and philosophy of India. Our youth find bourgeois psychology on these questions acceptable. Maybe the Academy of Sciences can take upon itself this specialized work in order to render us some assistance. We require English translations of books appearing here on India and, in particular, we wish to receive the Chronological Notebooks of Marx on India. We have only two books devoted to the history of India: the book of Dyakov[i] and my book on the ancient history of India. If we might find the corresponding forms to relate the scientific work in India with the work of the Academy of Sciences, that would be a great help for us.

I wish to return to the request to have a meeting with the chairman of the All-Union Central Council of Trade Unions, Comrade Kuznetsov, for a discussion on trade union questions.

Comrede. Malenkov said that the request of Comrade Dange would be fulfilled.

[Taken down by] V. Grigor'yan 22.II.51
Typescript

[i] A. M. Diakov was a leading Soviet scholar and political commentator on India since the 1930s. In 1948, his book The Nationality Question and English Imperialism in India found opportunities for revolutionary activity among India's nationalities. His over-eagerness was attacked in 1952, and Diakov opted for self-criticism.

DOCUMENT SUMMARY

G.M. Malenkov speaks with representatives of the Indian Communist Party, including Dange, Ghosh, and Rao. The ICP delegation asks for Soviet advice on party organization and composition. Malenkov responds, warning the ICP to take care not to come off as a Soviet puppet. Malenkov's main suggestion is to determine a firm party line, and publish a singular and clear program for the party, so as to unite disputing factions.

CREATORS
MALENKOV, GEORGII MAKSIMILIANOVICH, 1901-1988

RAJESWARA RAO, C.

DANGE, SHRIPAD AMRIT, 1899-1991

GHOSH, AJOY, 1909-1962

SUBJECTS DISCUSSED

India--Foreign relations--Soviet Union
Communist Party of India
LOCATIONS DISCUSSED
India
Soviet Union
DOCUMENT INFORMATION
WILSON CENTER
INFO
ABOUT / DONATE